

చారకొండలో ఓటు వేయడానికి క్యూలో నిలబడిన మహిళ ఓటర్లు



వెల్టూర్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల రద్దీ

# నల్లమలలో ఉత్సాహంగా ఓటింగ్




అచ్చంపేటలో తొలిసారి ఓటుహక్కు వినియోగించుకున్న యువత

- ఓటు హక్కు వినియోగించుకున్న ఆదివాసీలు
- అభినందనలు తెలిపిన కలెక్టర్ ఉదయ్‌కుమార్
- తొమ్మిది పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

అచ్చంపేట, నవంబర్ 30: నల్లమల అటవీప్రాంతంలో జీవనం సాగిస్తున్న ఆదివాసీ చెంచు, గిరిజనులు తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అటవీప్రాంతంలో నివసిస్తున్నందున వారికి అందుబాటులో స్థానిక పెంటల్లోనే అధికారులు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీంతో గురువారం పోలింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దీని కోసం కలెక్టర్ ఉదయ్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నల్లమలలో ఏర్పాటు చేసిన 9పోలింగ్ కేంద్రాల్లో 250మంది ఓటర్లు 75శాతం మంది ఓటుహక్కు వినియోగించుకొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చెంచులకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఓటు వేసేందుకు 25కిలోమీటర్ల వరకు కాలినడకన వచ్చి ఓటు హక్కును వినియోగించుకునే వారు. దూరభారం వల్ల కొందరు మాత్రమే ఓటుహక్కు వినియోగించుకునే వారు. లింగాల మండలంలో ఏడు, అమ్రాబాద్ మండలంలో రెండు కొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో అందరూ ఓటు వేశారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులను తాత్కాలికంగా ఏర్పాటు చేయడం, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియ రికార్డ్ చేయించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చెంచు పెంటల్లో తొలిసారి ఏర్పాటు చేసిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా విజయవంతంగా ఎన్నికల సిబ్బందిని, ఓటు హక్కు వినియోగించుకున్న చెంచు ఓటర్లను కలెక్టర్ అభినందించారు.



అచ్చంపేటలో ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధురాలు



అచ్చంపేటలో తొలిసారి ఓటు వేసిన యువతి

## అచ్చంపేట మండలంలో ప్రశాంతం

అచ్చంపేట రూరల్, నవంబర్ 30: మండలంలోని 38 గ్రామ పంచాయతీల్లో గురువారం జరిగిన శాసనసభ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఏజెన్సీలోని లోతట్టు ప్రాంతాలైన బక్కలింగయ్యపల్లి, అక్కారం, ఘణపూర్, మన్నెవారిపల్లి, సిద్దాపూర్‌లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ ఉపేందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఓటర్లు ఉదయం నుండే తమ ఓటు హక్కును వినియోగించడానికి బారులు తీరారు. మహిళలు, వృద్ధులు క్యూ లైన్లలలో నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. వచ్చేనెల 3వ తేదీ ఓట్ల కౌంటింగ్ వరకు నిరీక్షించాల్సిందే అయినా ప్రజలు తమ గ్రామంలో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పోలైనవి అని పోలింగ్ బూత్‌ల వారిగా ఎవరి అంచనాలు వారు వేసుకుంటున్నారు.

## చారకొండలో..

చారకొండ, నవంబర్ 30: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న 11 గ్రామ పంచాయతీల్లో 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 11 గ్రామ పంచాయతీలో మొత్తం 12817 ఓటర్లకు గాను 11130 ఓటర్లు నమోదు అయింది. 86.83 శాతం నమోదు అయింది. కల్వకుర్తి నియోజవర్గంలో ఉన్న 6 గ్రామాల్లో 7 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 6 గ్రామాల్లో మొత్తం 7055 ఓటర్లకు గాను 6030 ఓట్లు నమోదు అయింది. 85 శాతం పోలింగ్ నమోదు అయింది. ఆయా గ్రామాల్లో ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.



బల్మూరు: మంగళకుంటపల్లి లో ఓటు హక్కును వినియోగించుకున్న యువకులు



బల్మూరు : గోదల్‌లో బారులుదీరిన ఓటర్లు



లింగాల : చెన్నంపల్లిలో పోలింగ్ కేంద్రానికి భారీగా తరలివచ్చిన మహిళా ఓటర్లు



అచ్చంపేట మండలం మన్నెవారిపల్లిలో బారులుదీరిన ఓటర్లు



అచ్చంపేట టౌన్ :ఓటు హక్కును వినియోగించుకున్న యువకులు



అచ్చంపేట మండలం బొమ్మనపల్లిలో పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల రద్దీ



అమ్రాబాద్ వదరలో ఓటు వేసేందుకు బారులు తీరిన ప్రజలు